

# ఇదా.. ప్రేమంటే..!

ప్రేమ్ కథ





ప్రేమ్ కుమార్

# ఇదా.. ప్రేమంటే..!

' ప్రేమ్' కథ

ప్రేమ్‌కుమార్

Idha Premante

రచయిత: ప్రేమ్‌కుమార్

**ప్రచురణ:**

ప్రచురణ కాలం: 2015

వెల : రూ. 100/-

కవర్ పేజీ డిజైనర్: నామాల శ్రీనివాస్, సింధూష

కవర్ పేజీ చిత్రాలు: రాజశేఖర్ పొన్నాడ

**రచయిత చిరునామా**

ప్లాట్ నం. 20-4-1, హమాలీ కాలనీ, గాంధీబొమ్మ సెంటర్,

పాల్వంచ, ఖమ్మం జిల్లా, తెలంగాణ-507115

ఫోన్ నెం. 9951789867

premkumar2090@gmail.com

డి.టి.పి: ప్రేమ్

ముద్రణ: నవతెలంగాణ ప్రింటర్స్ ప్రై.లి

హైదరాబాద్

# ముందుమాట

పుట్టే ప్రతి మనిషి బ్లాంక్ మైండ్‌తోనే పుడతాడు. అతడు పెరిగిన వాతావరణం, జీవితంలో ఎదురైన సంఘటనలు, కలిసిన వ్యక్తులు, చూసిన సినిమాలు, చదివిన పుస్తకాల వల్ల కలిగిన ఆలోచనలతో తనకంటూ కొన్ని అభిప్రాయాలు రూపుదాల్చుకుంటాయి. అలాగే ప్రేమ విషయంలో కూడా ప్రేమ్‌కు కొన్ని అభిప్రాయాలుండేవి. ప్రేమికుడిగా ఏ అనుభవం లేకపోయినా.... లవర్స్‌కు లవ్‌గురుగా కొన్ని సలహాలు ఇచ్చిన ఘనత ఉంది. సరిగ్గా చూస్తే... షూ లేస్‌కు... నూడుల్స్‌కు తేడా తెలీనంత అమాయకంగా కనిపించే వాళ్లకు కూడా ప్రేమ విషయంలో పండిపోయేలా సూచనలు ఇచ్చి... పండితుడనిపించుకున్నాడు. కానీ ఒక్క వ్యక్తి తన అభిప్రాయాలన్నింటినీ పటాపంచలు చేసి, అనుభవపూర్వకంగా(విఫల) ప్రేమను పరిచయం చేసింది.

'అనుభవాన్ని మించిన గురువు... అప్పును మించిన బరువు' ఉండదంటారు. విచిత్రం ఏంటంటే ఒకమ్మాయి పుణ్యాన ప్రేమ్‌గాడు అవి రెండు గడించాడు. ఈ పుస్తకానికి ముందుమాట రాయడానికి నాకున్న ఏకైక అర్హత... ఇందులోని ప్రతి వాక్యానికి నేను మొదటి పాఠకుడిని కావడం. కొన్ని వాక్యాలను చదివినప్పుడు... ఇది మొదటి రచన అంటే నమ్మలేనంతగా ఆశ్చర్యపోయా.

" దేవుడు కన్నీళ్లను నా'కంట'గట్టాడు. ప్రే(మ)లాపనలు, గుండెల్లో ఒకరు... గుండెలపై మరొకరు" లాంటి 'మెచ్చు'తునకలు చాలానే ఉన్నాయి.

పూజారిని బట్టి మతాన్ని, పౌరుని బట్టి దేశాన్ని, ఫ్రేమ్‌ని బట్టి సినిమాను బేరీజు వేయలేం. అలాగే ఒక అమ్మాయితో ఉన్న 'కాస్త' పరిచయంతో... అమ్మాయిలందరి వ్యక్తిత్వాన్ని ఒక విఫల అనుభవ నేపథ్యంతో విశ్వవ్యాప్త ప్రేమను నిర్వచించడం, ప్రేమికులంతా ఇంతేనని నిర్ణయించడం రచయిత ఉద్దేశం కాదు. ప్రపంచంలో వాడుకలో ఉన్నవి... వాస్తవానికి లేనివి రెండే రెండు. ఒకటి గాడిదగుడ్డు. రెండోది అమ్మాయి ప్రేమ అని చెప్పే ఆపేక్ష సిద్ధాంతాలు కూడా ఈ పుస్తకంలో పొందుపరచలేదు.

అమ్మాయి వెళ్లిపోయినంత మాత్రాన... నా జాతకంలో దరిద్రానికి దాహం ఎక్కువ. అదృష్టానికి ఆకలి తక్కువలాంటి... లాజిక్‌లేని ఫిలాసఫీలతో కాలం గడిపేయకుండా.., గతాన్ని తలచుకొని బాధపడకుండా కొత్తలైఫ్‌ని స్టార్ట్ చేయాలని

చెప్పే ప్రయత్నం మాత్రమే చేశాడు. కేవలం ఓ సామాన్య యువ(ప్రేమి)కుడు చెప్పుకుంటున్న కథ. అలాగని ఇది ఆత్మకథ కాదు. ప్రేమ్ ముందుగానే చెప్పినట్లు ప్రేమాత్మ కథ. ఆత్మ ఉన్న ప్రేమకథ.

ఈ పుస్తకం, ఇందులోని కొన్ని అంశాలు కొందరికి గొప్పగా, మరికొందరికి చప్పగా, ఇంకొందరికి స్వోత్కర్షగా, చాలా మందికి టైమ్‌పాస్ రచనగా అనిపించొచ్చు. కొందరు వితండవాదం తాండవించింది అనుకోవచ్చు. పరిణితి లేని రచనగానూ పరిగణించవచ్చు. దేవుడు కూడా అందరిని సంతృప్తి పరచలేడు. కాబట్టి రచయితగా ప్రేమ్ చేసిన ఈ చిన్న ప్రయత్నాన్ని పెద్దమనసుతో ఆదరిస్తారని..., ఈ చిన్ని కథని లఘుచిత్రంగానైనా తెరకెక్కించాలన్న... లవ్‌సన్ ప్రయత్నం త్వరలోనే నెరవేరాలని కోరుకుంటూ......

ప్రేమతో

**చిట్టిమల్ల మురళి**

పుస్తక ప్రేమికుడు

# నా మాట

పుస్తక రచన చాలా కష్టంతో కూడుకున్న పని. భాష, భావం రెండూ సమపాళ్లలో జోడిస్తూ... రసవత్తరంగా, రమ్యంగా రాయాల్సిన కార్యం. పండితులకు, రచయితలకు, మహామహ కవులకు సైతం పుస్తక రచన ముచ్చెమటలు పట్టిస్తుంది.

ఎందుకంటే రచనలో పస ఉండాలి. నస ఉండకూడదు.

వేలాది మెదళ్లను తొలిచే ఆలోచన ఉండాలి. దిక్కుమాలిన ప్రశ్నలుండకూడదు.

చదవాలన్న ఇష్టాన్ని కలిగించాలి... కానీ కష్టాన్ని కలిగించకూడదంటూ.... వారి రచనలు సాగిపోతుంటాయి. మరి నాలాంటి సామాన్యునికి అసాధారణమనిపించే పుస్తకరచన ఆలోచన ఎందుకొచ్చినట్లు అంటే.. నా సోల్‌మేట్ విఫల ప్రేమకథను పాఠకుల ముందు ఆవిష్కరించాలన్న చిన్ని కోరిక. అందుకే భాషతో నిమిత్తం లేకుండా భావాల్నే వ్యక్తీకరిస్తూ... ఈ కథాగమనంలో ముందుకుసాగాను. ఆది నుంచి సాహిత్యాభిమానినైన నేను... పల్లె నుంచి పట్నం వచ్చి... హైదరాబాదీగా అవతరించి... సినీ ప్రయత్నాలు బెడిసికొట్టడంతో చిరుద్యోగంలో చేరి.. నడిమధ్యలోనే దాన్నీ..... వదిలేసి ఈ పుస్తకరచనకు ఓంకారం ఊదాను. అంతే నా ఆప్త మిత్రుని బాధ నాదైంది. ప్రేమ కథగా మొదలెడితే... ప్రేమ్ కథైంది. ఆఖరికి ప్రేమ్ గాడి బాధైంది. తనలాంటి లక్షలాది మోసపోయిన ప్రేమికుల మనసు పడే బాధను నా ద్వారా వ్యక్తపరచాలనుకున్నాను.

ఇది రెండు మనసుల మధ్య, ఇద్దరు మనుషుల మధ్య రెండున్నరేళ్లపాటు సా.....గిన ప్రేమ కథ. ఓ మనసు ప్రేమే జీవితమని భావిస్తే.. మరో మనసు జీవితం ఒక నాటకమని విశదపరిచింది. ఆ మనసు ఆడిన నాటకంలో నాశనమైంది నా జీవితమే.

నేను ప్రేమించేందుకు ఎన్నో అవమానాలు పడి, నా ప్రేమ కోసం మొక్కవోని దీక్షతో పోరాడిన ఆమె.... నేనూ ప్రేమించే సరికి లక్ష్యం చేరిన యుద్ధ విమానంలా కూలిపోయింది. ఒకప్పుడు నా ప్రేమను పొందడమే లక్ష్యమనుకున్న ఆమె.... తన కోసం ప్రాణమిచ్చే నన్ను దారుణాతి దారుణంగా దగా చేసి వెళ్లిపోయింది. ప్రేమకు ఫుల్‌స్టాప్(.) పెట్టి ప్రేమ్‌కు గుడ్‌బై చెప్పేసింది.

ఇంకేముంది కన్నీళ్లు, కాళరాత్రులు, కారుమబ్బులు... నిర్మలమైన నా మనస్సును కమ్మేశాయి. సాఫీగా సాగుతున్న విమానం క్యుములోనింబస్ మేఘాల

ధాటికి కూలి కుటుంబాల్లో విషాదం నింపినట్టు... ఆమె కరాఖండిగా కటీఫ్ అని తేగేసి చెప్పడంతో.. నా గుండెల్లో విషాదం పొంగిపొర్లి.. కళ్లను జలపాతాలుగా మార్చేశాయి. నిద్రాహారాలు మాని ఏకబిగిన పూజిస్తే... దేవుడైనా ప్రత్యక్షమయ్యేవాడు. పదిరోజులు తిండి, పక్షం రోజులు కంటిమీద కునుకు లేకుండా గడిపితే... కన్నీళ్లొచ్చాయే కానీ ప్రియురాలు కనికరించలేదు. ఎందుకంటే తను దేవత కాదు కదా..! అందరిలాగే "**మనసున్న**" మనిషి . శత్రువునైనా జయించే లక్షణం ప్రేమకుంటే... ఎంతటి ప్రేమికుడినైనా నాశనం చేయగల శక్తి ఆమెకుంది. ప్రేమంటే ఇంతేనేమో..!

కన్నీళ్లలో నుంచి కష్టాల కోర్చి ఎందరో అభాగ్యులు/అభాగ్యురాళ్లు ప్రేమ పేరిట మోసపోతున్నారన్న విషయం... వాళ్లకే హెచ్చరికలా గుర్తు చేయాలనిపించింది. అమ్మాయైనా... అబ్బాయైనా ప్రేమిస్తున్నామంటూ నమ్మించి ఎదుటి వ్యక్తిని మోసం చేస్తే... ఆ మనసు ఎంతగా బాధపడుతుందో చెప్పాలనిపించింది. అమ్మ-నాన్న కోసం కన్నీరు కార్చని యువత... అమ్మాయి/అబ్బాయి కోసం ఆత్మహత్యలకు పాల్పడే వైనం సరైంది కాదన్న ఉద్దేశంతో విఫల ప్రేమికులకు బాసటగా నిలిచేలా ఈ ప్రేమ్ కథను తెలియజేస్తున్నా. గడిచిన ఆరు నెలల కాలంలో రెండు ప్రేమకథలు నన్ను కదిలించాయి. ఓ కథలో... అమ్మాయి ప్రేమను నమ్మి అబ్బాయి తన జీవితాన్నే కోల్పోయాడు. మరో కథలో ప్రియుడి చేతిలో వంచనకు గురై... తీవ్రంగా మోసపోయిన ఓ అభాగ్యురాలు... వాడితో కలిసి జీవించేందుకు ప్రేమపోరాటం చేస్తోంది. ప్రేమించడం చేతకాని వ్యక్తి కోసం ఒకరు ప్రాణాలొదిలారు. ప్రేమ పేరిట మోసం చేసిన వ్యక్తితో కలిసి జీవించేందుకు మరో వ్యక్తి పోరాటమే చేస్తున్నారు. అలా చావను వద్దు. ఇలా పోరాడను వద్దు. ఇంకెలా అని ఆలోచన రేకెత్తిన మరుక్షణమే నాకో మార్గం తట్టింది. అదెంటో తెలుసుకోవాలంటే మాత్రం పుస్తకం చదవాల్సిందే.

నిజానికి ఇది కథ కాదు. జీవితం. దాన్ని గడిపేయడం, అనుభవించడం తప్ప వెనక్కి వెళ్లి సరిదిద్దుకోవడానికి అవకాశం ఉండదు. అందుకే నా జీవిత ఘట్టాలను యధావిధిగా రాసుకుంటూ పోయాను. సంపాదకీయానికి సందు ఇవ్వలేదు. అక్షరదోషాలు, వాక్యనిర్మాణాల గురించి ఆలోచించలేదు. అద్భుతమైన భాషను రంగరించి దట్టించనూ... లేదు. కేవలం గాయపడిన నా మనసులోని భావాలను మాత్రమే అక్షరీకరించా. ఓ పాఠకుడిగా భాష కన్నా... భావానికే నేను ప్రాధాన్యమిస్తా. ఇందులోని భాష కొందరికి సరళంగా, సామాన్యంగా.... మరి కొందరికి అల్పంగానూ అనిపించవచ్చు. అయినా సంతోషమే. పాతికేళ్ల కుర్రాడి పాత్ర.. జీవితం, వేదాంతం గురించి మాట్లాడితే నాకే

అసహ్యంగా అనిపిస్తుంది. ఈ పుస్తకం చదివేటప్పుడు విసుగు అనే ఫీలింగ్ తప్ప మీకు ఏ ఫీలింగొచ్చినా.... నా లోని రచయిత ఆనందంతో తీన్‌మార్ డ్యాన్స్ వేస్తాడు. మీరు ఈ పుస్తక పఠనానికి పూనుకుంటున్నందున దీని గురించి క్లుప్తంగా, ఒక్కమాటలో ఏదైనా చెప్పాలనిపిస్తోంది.

"ప్రతి ప్రేమ కథకు తల్లిదండ్రులే విలన్స్. ఇది ప్రేమికుల ఫీలింగ్.

ఈ ప్రేమ్ కథకి ప్రేమించిందనుకున్న వ్యక్తే విలన్. ఇది నా ఫీలింగ్." ఈ పుస్తకానికి రెండు పేర్లు పెట్టాను.

ప్రేమ్... తనకు జరిగిన అన్యాయాన్ని ఎత్తిచూపుతూ... "*ఇదా ప్రేమంటే* ..!"అని ప్రశ్నించడం.

రెండోది ప్రేమ తాలూకు గాయాలను నెమరువేసుకుంటూ...

"*దీనమ్మ ప్రేమ* " సరదా తీర్చేసింది అని తిట్టుకోవడం. ఒకటి క్లాసు, రెండోది మాసు.

" ఛీ... దీనమ్మ ప్రేమ వీడి సరదా తీర్చేసింది " అన్న డైలాగ్ ఈ పుస్తకం చదివాక మీ నోటి వెంట రావాలని ఆశిస్తూ........

మీ

ప్రేమ్‌కుమార్

# ప్రేమాభిప్రాయం

'ప్రేమ మనిషికి అంతులేని ఆనందాన్ని, తీరని విషాదాన్ని మిగుల్చుతుంది.'

ఎక్కడైతే ప్రేమ ఉంటుందో అక్కడ ఆనందం ఉంటుంది. ఎక్కడైతే ఆనందం ఉంటుందో(అది శాశ్వతం కాదు కాబట్టి) అక్కడ తీరని విషాదం అలుముకుంటుంది. ఇది ప్రేమపై ప్రేమాభిప్రాయం(ప్రేమ్+అభిప్రాయం).

ఇద్దరు వ్యక్తులను ఒక్కటి చేసేది 'పెళ్లి'

రెండు మనసులను ఏకం చేసేది 'ప్రేమ'

వినడానికి, చదవడానికి బాగానే ఉన్నా... నిజానికి

' ఓ వ్యక్తిని మరో వ్యక్తితో బంధించే బంధం పెళ్లి.'

'ఓ మనసు కోసం మరో మనసు పడే ఆరాటం. చేసే పోరాటం ప్రేమ.'

ఇలా చెప్తే ఎవరూ ఏకీభవించకపోవచ్చు. కానీ ఇదే నిజం. నమ్మడానికి మనసొప్పని నిజం.

హుస్సేన్ సాగర్‌లో హుస్సేన్, నాగార్జున సాగర్‌లో నాగార్జున ఎలాగైతే ఉండడో.... ఈ కాలం యువత చెప్పుకునే ప్రేమలో... ప్రేమనేది ఉండదు. ఉన్నదంతా సరదానే. ఆ సరదాకి వాళ్లు పెట్టుకున్న ముద్దుపేరే 'ప్రేమ'.

సరదాకి(కాలక్షేపానికి) సరదా(Joy) తీర్చుకునే క్రమంలో ఇందులో పడ్డ ఎంతో మంది సరదా(తీట) తీరిపోతుంటుంది. అయినా మారరు. అందుకు నేనూ మినహాయింపు కాదు.

వంట గురించి చెప్పాలంటే వండేవాడే చెప్పాలి. రుచి మాత్రం తిన్నోడే చెప్పాలి. కానీ వండేవాడే రుచి గురించి ఉచిత ప్రసంగం చేస్తే... రుచీ-పచీ లేకుండా ఉంటుంది. ఈ మాట ఎందుకు రాశానో నాకిప్పటికీ అర్థం కావడం లేదు. ఏదో రాసిందాన్ని కోసేయకూడదు(ఎడిటింగ్) అన్న ఉద్దేశంతో అలానే ఉంచేస్తున్నా. ప్రేమ గురించి చెప్పాల్సి వస్తే ప్రేమే(ప్రేమ్) చెప్పాలి అన్న విషయాన్ని వంకరగా చెప్పే క్రమంలో వంట గురించి చెప్పానేమో సరిగా గుర్తురావడం లేదు.

ఇక ప్రేమ విషయానికొస్తే ' ఒకరిలో పుడుతుంది. మరొకరికి చేరుతుంది. వీరిలో ఎవరో ఒకరి దగ్గరే ఆగిపోతుంది. అంటే ప్రేమ కేవలం ఒక్కరి చుట్టూనే తిరుగుతుంది. దీన్ని బట్టి ఇద్దరు వ్యక్తులు, రెండు మనసులు ప్రేమించుకుంటాయనేది అబద్ధం. ఒకరు ప్రేమిస్తారు.... ఇంకొకరు ప్రేమిస్తున్నాంలే.... అనుకుంటూ ఆ ప్రేమను ఎంజాయ్ చేస్తారు. ఇద్దరు ప్రేమించుకోవడమనేది అంగారకుడి మీద అమృతం కోసం కొట్లాడుకున్నంత అసాధ్యం.

నిజానికి 'ఇద్దరు ప్రేమించుకున్నా ఆనందమే. ఇద్దరు మోసం చేసుకున్నా ఆనందమే. ఒకరు ప్రేమించి మరొకరు మోసం చేస్తేనే... తీరని బాధ.' ప్రేమించుకునే ఇద్దరు పెళ్లి వరకు వెళ్తారు. ప్రేమించుకుంటున్నాం అనుకునే ఇద్దరు మాత్రం ఒకర్నొకరు మోసం చేసుకుని తమ సరదాలు తీర్చుకుంటారు. ఇదీ ఆనందమార్గమే. కానీ ఒకరేమో పిచ్చిగా ప్రేమించి... మరొకరు ప్రేమించినట్లుగా నటించి మోసం చేస్తే... తాత్కాలికంగా ఒకరు ఆనందపడినా... దీర్ఘకాలంలో ఇద్దరూ వేదన అనుభవించాల్సిందే.

చివరాఖరికి నే చెప్పేదేమిటంటే ఎవర్నీ ఎక్కువగా ప్రేమించకండి. ఎక్కువగా నమ్మకండి. ఈ ఎక్కువ(అతి) అనేది మిమ్మల్ని అత్యంత ఎక్కువగా బాధపెడుతుంది.

# గురుదక్షిణం (అంకితం)

నన్ను వెంటాడి, వేధించి, సాధించి, పిచ్చిగా ప్రేమించి..... నేను కూడా ప్రాణం కన్నా ఎక్కువగా ప్రేమించేలా ప్రేరేపించి.... పెళ్లనగానే ఛీకొట్టి వెళ్లిపోయిన... నా ప్రియురాలికి ఈ పుస్తకం అంకితం.

కాగితంపై సిరాచుక్కతో అక్షరాలను పేర్చి... ఈ పుస్తకాన్ని రాయలేదు. నా గుండెల్లో ముద్రించుకున్న బాధను కన్నీటి ధారలతో కడిగి అక్షరీకరించాను. అంతా అయ్యాక అంకితమెవరికివ్వాలని ఆలోచిస్తుంటే.. అమ్మ, అమ్ము, గురువులు గుర్తొచ్చారు.

అమ్మ- జన్మనిచ్చింది. ప్రేమ, ఆప్యాయతలు నేర్పింది.

గురువులు- విద్యాబుద్ధులు, పాఠాలు నేర్పారు.

ఇక మిగిలింది అమ్ము. అంటే నువ్వు. నా కోసం చాలా చేశావ్. మనసిచ్చావ్. ప్రేమించావ్, నమ్మించావ్, నవ్వించావ్, అన్నింటికన్నా ఎక్కువగా ఏడిపించావ్. నమ్మకద్రోహం చేశావ్. నమ్మించి గొంతుకోశావ్. నన్ను కోలుకోలేని దెబ్బకొట్టి.. నా వాళ్లు ఎవరో, నా స్థాయి ఏంటో నాకు తెలియజేశావ్. ఇన్ని చేసిన నీకు మాత్రమే ఈ పుస్తకం అంకితం పొందే అర్హత ఉందని తేల్చిపారేశాను.

నువ్వే జీవితంగా భావించి, గుండెల నిండా ప్రేమ నింపుకుంటే.. ఆ గుండెల్లో గునపం దించి... గొప్ప గుణపాఠం నేర్పిన గురువువు నువ్వు. అందుకే ఈ పుస్తకాన్ని అంకితం అని కాకుండా గురుదక్షిణంగా భావిస్తున్నా. గురువుల పాఠాలే చెవికెక్కని నాకు గుణపాఠం నేర్పి అందులో విజయం సాధించినందున నిన్ను గురువుగా భావించి ఇస్తున్న గురుదక్షిణాన్ని అయిష్టంగానైనా స్వీకరించు.

నీ

నువ్వు కాదనుకున్న

ప్రేమ్

# ఇదీ వరుస

1. కథలోకి వెళ్లే ముందు...

2. ప్రేమ కొండెక్కింది

3. జీతం-జీవితం రెండూ చూపిన ఇంటర్వ్యూ

4. ఒంటర్ని చేసిన ఓ రైలు ప్రయాణం

5. అర్ధరాత్రి స్వాతంత్ర్యంలా ఉద్యోగం కబురు

6. కమ్మగా పలకరించిందో అమ్మాయి..!

7. వెంటతిప్పుకోవడంలో ఇంత కిక్కుందా...!

8. ఆ చూపుకే పడిపోయా

9. నా లైఫ్‌లో మూడో స్వాతి

10. రెండు మనసులు రమించాయి

11. ప్రేమంటే అమ్మ – అమ్ము

12. అప్పగింతలే అనుకున్నా అప్పుడు

13. స్వర్గంలో విహరిస్తున్నట్టుందా ప్రయాణం

14. ఆ మూడు రోజులు

15. ప్రేమ పతాకం రెపరెపలాడింది- పతనం దిశగా

16. నే రాసిన తొలి ప్రేమ లేఖ అర్జీలా ఉందిప్పుడు

17. ప్రేమగా... ప్రేమ్‌తో ఆఖరిసారి

18. వారంలో ఇంత మార్పా..!

19. ప్రేమ చావు కబురు చల్లగా చెప్పింది

20. జనవరి 20న ఏం జరిగింది..?

21. కష్టాల కడలిలో సుడిగుండాలు చుట్టుముట్టాయ్

22. ప్రేమించడానికి తను ఏడ్చింది- పెళ్లి చేసుకుని నన్ను ఏడిపించింది

23. ఓటమి ముందే ఊహించా... ఇంత నీచంగా కాదు

24. మరచిపోదామన్నా... మళ్లీ మళ్లీ గుర్తొస్తోంది- నీ ప్రేమ/ నీ మోసం

25. జన్మస్థలానికి జర్నీ

26. హైదరా'బాధ'

27. ప్రేమ గాయం

28. అలా వద్దు- ఇలా వద్దు. ఇంకెలా..?

29. లవ్ సైడ్ ఎఫెక్ట్స్

30. అమ్మాయబ్బాయిల ప్రేమాభిప్రాయాలు

31. అమ్మంది ఆకర్షణ- ప్రేమ్ ప్రేమ

32. ఓ చిన్న కోరిక

33. కొత్త జీవితం కొత్తకొత్తగా

34. ప్రేమలో సె(సొ)ల్లు మాటలు

# కథలోకి వెళ్ళే ముందు

బతుకు బండిని లాగేది డబ్బైతే... ఈ సృష్టిలోని సకల జీవకోటిని నడిపించేది 'ప్రేమ'.

ఈ లోకంలో ఆకలి చావుల కన్నా... తిండి పండించే రైతుల ఆత్మహత్యలే ఎక్కువ. కష్టాల కడలి ఈదలేక నడిమధ్యలో బలవన్మరణాలకు పాల్పడుతున్న అన్నదాతలకు... ఆత్మహత్యల పోటీలో సవాల్ విసురుతున్నారు విఫల ప్రేమికులు.

నవమాసాలు మోసి, కని, పాతికేళ్ళు పెంచిన అమ్మ-నాన్న చనిపోతే... దశ దిన కర్మ మరుసటి రోజే మరిచిపోయే ఈ నవయువ సమాజం... ఓ అమ్మాయి లేదా అబ్బాయి ప్రేమించి (ప్రేమించినట్లుగా నటించి) నడి మధ్యలో వదిలేస్తే... బతుకే లేదన్నట్లు, బతకడమే వృథా అన్నట్లు భావించి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కారణమేంటీ..... అని అడిగితే....

నా కథే జవాబంటున్నాడీ ప్రేమ్....

NOTE: పఠనం మొదట్నుంచి మొదలెట్టండి. మధ్యలో ఆపిన పర్లేదు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Ida+Premante**

* * *